

టీచర్ల బదిలీ ప్రత్యక్ష పద్ధతిలో జరపాలని దీక్ష

ప్రజాశక్తి - తిరుపతి టౌన్ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఉపాధ్యాయుల బదిలీల్లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల బదిలీలను ఆన్‌లైన్‌లో కాకుండా ప్రత్యక్ష పద్ధతిలో జరపాలని డిమాండ్ చేస్తూ చిత్తూరు ఎన్జీవో హోంలో సోమవారం నిరాహారదీక్ష చేపట్టారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలకు భిన్నంగా ఆన్‌లైన్ పద్ధతిలో బదిలీ చేయడం దారుణం అన్నారు. రెండు, మూడు దఫాల్లో జరిగిన ఆన్‌లైన్ బదిలీల్లో పెద్దఎత్తున ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే మంగళగిరి విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ నిరాహారదీక్షలో నాయకులు జీవి రమణ, ఎస్ఎస్ నాయయుడు, ఎం.సోమశేఖర్‌నాయుడు, ఎన్.మణిగండన్, ఎన్ఆర్ మదన్మోహన్‌రెడ్డి, ముక్తార్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. గంటామోహన్, చెంగల్రాయమందడి నిమ్మరసం ఇచ్చి సాయంత్రం దీక్షను విరమింపజేశారు.

'ఉత్తి' బియ్యమే..!

"'కందిపప్పు' ఉడకలేదు
చిరుధాన్యాల ఊసేలేదు
చౌకదుకాణాలు నిర్వీర్యం"

నిత్యావసర సరుకులు ఇవ్వాలి : షేక్ అజీమ్‌బాష

రేషన్ సరుకులు నెలనెలా సక్రమంగా అందడం లేదు. ఐదు నెలలుగా కందిపప్పు లేదు. చిరుధాన్యాల ఊసే లేదు. రంజాన్‌తోఫా, సంక్రాంతి కానుకలూ లేవు. బియ్యం, చక్కెర ఇచ్చేసి పేదల కడుపు నింపుతున్నట్లు ప్రజాప్రతినిధులు మాట్లాడుతున్నారు. చిత్తశుద్ధి ఉంటే రేషన్ షాపుల్లో చౌకగా నిత్యావసర సరుకులు ఉప్పు, పప్పు, చింతపండు, ఎండుమిర్చి, గోదుమపిండి, బెల్లం తదితరాలు ఇవ్వడం ద్వారా పేదలు రెండు పూటలైనా కడుపునిండా భోజనం చేయగలుగుతారు.

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

చౌక దుకాణాలు పేదలకు ఉపయోగపడేలా ఉండాలి.. పేదలంటే ప్రభుత్వాలకు ఎంత అలుసో రేషన్ షాపుల నిర్వహణ చూస్తే అర్థమవుతుంది. చౌక దుకాణాల్లో ఉప్పు, పప్పు, చింతపండు, ఎండుమిర్చి, గోదుమపిండి తదితర వస్తువులన్నీ చౌకగా ఇస్తే ఎంతోకొంత పేదలకు ఉపయోగపడుతుంది. బహిరంగ మార్కెట్లో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. వాటిని కొనలేక పేదలు రేషన్ షాపుల్లో తెచ్చుకున్న బియ్యాన్ని ఉడకేసుకుని, ఏదో ఒక పచ్చడి చేసుకుని కాలం వెళ్లదీస్తున్నారు. ప్రభుత్వం ఇస్తానని చెప్పిన కందిపప్పు ఐదు నెలలుగా ఇవ్వడం లేదు. ప్రతి నెలా చిరుధాన్యాలను ఇస్తానని ప్రగల్భాలు పలికినా ఒకట్రెండు నెలలకే పంపిణీ పరిమితమయ్యింది.. ఏదిఏమైనా ప్రభుత్వం నిత్యావసర వస్తువులను రేషన్ షాపుల ద్వారా ఇవ్వడం ద్వారా అటు రైతులకు, ఇటు పేదలకు ఉపయోగపడుతుంది. నిరుపేదలు కనీసం రెండు పూటలైనా కడుపు నిండా భోజనం చేయగలుగుతారు.

'కూటమి' హయాంలోనూ నిత్యావసర ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. కనీసం ధరల స్థిరీకరణ పరిస్థితి లేదు. రేషన్ షాపుల్లోనూ సరుకులు అరకొరగానే సరఫరా చేస్తున్నారు. దీంతో పేద, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పేదలకు రేషన్ ద్వారా ఇచ్చే కందిపప్పు గత ఐదు నెలలుగా ఇవ్వడం లేదు. బహిరంగ మార్కెట్లో కొందామంటే కిలో కందిపప్పు ధర రూ.180-200 పలుకుతోంది. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా కిలో రూ.67కే ఇస్తుండడంతో కార్డుదారులకు కొంత ఉపయోగకరంగా ఉంటోంది. అయితే ఫిబ్రవరి నునంచి కందిపప్పు ఇవ్వడం మానేసింది. చిరుధాన్యాలు ఆరోగ్యానికి మంచిదని, బియ్యం బదులు చిరుధాన్యాలనూ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఒకట్రెండు నెలలు మాత్రమే జన్నలు, రాగులు అరకొరగా ఇచ్చారు. ఆ తరువాత ఊసేలేదు. ప్రస్తుతం రేషన్ షాపుల్లో ఉత్తి బియ్యం, చక్కెర మాత్రమే ఇస్తుండటం గమనార్హం. సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా ఊసేలేదు.

బ్లాక్ మార్కెట్లో కందిపప్పు

రేషన్‌కార్డుదారులకు కిలో కందిపప్పును డీలర్లు ఇవ్వాల్సి ఉంది. అయితే కేవలం పది మంది లబ్దిదారులకు ఇచ్చామని చెప్పి, డీలర్లు బ్లాక్‌లో అమ్మేస్తున్నారన్న విమర్శలూ లేకపోలేదు. ఇది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమైనా సివిల్ సప్లై అధికారులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే పరిశీలించి చర్యలు తీసుకుంటామని మాత్రం చెబుతారు. ప్రతి నెలా వారికి అందే మామూళ్లు డీలర్లను నిలదీయలేని పరిస్థితి.

ఆధిపత్య టెం'ఢర్'

కూటమిలో కొనసాగుతున్న చిచ్చు
నేడు జనరల్ ఫండ్స్ టెండర్లకూ...

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

కూటమి ప్రభుత్వంలో ఆధిపత్య పోరు కొనసాగుతోంది. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 15వ ఆర్థిక సంఘం నిధులతో సుమారు 16 కోట్ల రూపాయలు విలువచేసే పనులకు టెండర్లు పిలిచారు. సోమవారం ఆ టెండర్లను ఇంజనీరింగ్ అధికారులు ఓపెన్ చేశారు. ఇందులో స్థానిక కాంట్రాక్టర్ల కన్నా బయట ప్రాంతాల నుంచి వచ్చిన కాంట్రాక్టర్ల పేర్లు ఎక్కువగా కనిపించాయి. దీన్నిబట్టి చూస్తే స్థానిక ఎమ్మెల్యే అనుచరులు పెద్ద ఎత్తున టెండర్లు వేసినట్లు తెలుస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలుగుదేశం నాయకుడు టెండర్ వర్క్స్ అన్నీ తీసుకొని అసోసియేషన్‌కి అప్పగిస్తున్నారు. అసోసియేషన్లో ఉండే కాంట్రాక్టర్లు అందరూ ఈ టెండర్లు పంచుకునే పద్ధతి చేపట్టారు. ఇందులో స్థానిక ఎమ్మెల్యేకి ఏడు శాతం కమీషన్ కూడా ఇస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. అయితే స్థానిక ప్రజాప్రతినిధికి ఈ కమీషన్ సరిపోడం లేదని టెండర్లన్నీ తాను చెప్పిన వారికే ఇవ్వాలని పట్టుబట్టారు. స్థానిక కాంట్రాక్టర్లు కొంతమంది ఇందుకు అభ్యంతరం వ్యక్తం చేశారు. 15వ ఆర్థిక సంఘం పనుల్లో పిలిచిన టెండర్లు ఎక్కువగా స్థానిక ప్రజాప్రతినిధికి చెందిన కాంట్రాక్టర్ల పేర్లే ఉన్నట్లు తెలుస్తోంది. స్థానిక కాంట్రాక్టర్లు ఒకటి రెండు పనులు దక్కించుకున్నా వారిని స్థానిక ఎమ్మెల్యే ఇంటికి పిలిపించి వారు తీసుకున్న టెండర్లు తమకే ఇవ్వాలని పట్టుబడుతున్నట్టు సమాచారం. మంగళవారం జనరల్ ఫండ్స్ లో సుమారు 10 కోట్ల రూపాయలు టెండర్లను ఇంజనీరింగ్ అధికారులు ఓపెన్ చేయనున్నారు. అయితే ఈ టెండర్లకు స్థానిక కాంట్రాక్టర్లు పోటీగా వేసే అవకాశాలు ఉన్నాయి. దీనికి తోడు స్థానిక ప్రజాప్రతినిధి అనుచరులు కూడా కాంట్రాక్ట్ వర్కులు పెద్ద మొత్తంలో దక్కించుకోవడానికి ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఏది ఏమైనా స్థానిక కాంట్రాక్టర్లు వర్సెస్ ప్రజాప్రతినిధి అనుచరుల మధ్య ఆధిపత్య పోరు ఎక్కువైనట్లు తెలుస్తోంది. జనరల్ ఫండ్స్ లో ఉన్న పనులు స్థానిక కాంట్రాక్టర్లు ఎక్కువ మొత్తంలో పనులు దక్కించుకోకుండా ఉండేందుకు స్థానిక ప్రజా ప్రతినిధి అనుచరులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. దీనివల్ల ఇంజనీరింగ్ అధికారులు ఇటు స్థానిక ప్రజాప్రతినిధికి అనుకూలంగా ఉండలేక, అటు స్థానిక కాంట్రాక్టర్లకు వివరించలేక నలిగిపోతున్నట్లు సమాచారం.

తుడా ఇన్‌ఛార్జి వైస్‌ఛైర్మన్‌గా జెసికి బాధ్యతలు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్ తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ గా ఉన్న తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎం మౌర్యను రాష్ట్ర ప్రభుత్వం ఆమెను తప్పిస్తూ సోమవారం 1120 జీవోను జారీ చేసింది. మౌర్య స్థానంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్‌ను ఇన్చార్జి తుడా వైస్ చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. తుడా వైస్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మౌర్య ఏడు నెలలే అవుతోంది. ప్రస్తుతం ఎన్.మౌర్య మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా వ్యవహరించనున్నారు. మౌర్య హయాంలో తుడా టౌన్‌షిప్ పనులు వేగవంతం చేశారు.

అలిపిరి చెక్‌పోస్టులో ఎయిర్ పిస్టల్ స్వాధీనం

ప్రజాశక్తి -తిరుమల

తిరుమలకు వెళ్లే దారిలో అలిపిరి తనిఖీ కేంద్రం దగ్గర కలకలం రేగింది.. ఓ యువకుడు కారులో వెళుతుండగా సెక్యూరిటీ సిబ్బంది తనిఖీ చేశారు. కారులో ఎయిర్ పిస్టల్, డ్రోన్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అతడు కర్ణాటక నుంచి తిరుమలకు కారులో తీసుకెళ్తుండగా ఎస్పీఎఫ్ సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. ఆ యువకుడ్ని ఎస్పీఎఫ్ సిబ్బంది ప్రశ్నించారు. తిరుమలకు వచ్చే వ్యక్తికి డ్రోన్, ఎయిర్ పిస్టల్‌తో ఏం పని అనే కోణంలో ఆరా తీశారు. తిరుమలకు డ్రోన్, పిస్టల్ తీసుకురాకూడదని తనకు తెలియదని.. ఆ ఎయిర్ పిస్టల్ బెలూన్స్ పేల్చేదని చెప్పాడు. దీంతో ఎస్పీఎఫ్ సిబ్బంది అతడ్ని హెచ్చరించి ఆ వాహనాన్ని వెనక్కు పంపించారు.

ఇదిలా ఉంటే.. తిరుమలలో మరో అపచారం జరిగింది అంటూ సోషల్ మీడియాలో వీడియో ఒకటి వైరల్ చేస్తున్నారు. తిరుమలలో ఓ వ్యక్తి మద్యం సేవిస్తున్నారంటూ వీడియో వైరల్ అవుతోంది. వీడియోలో ఓ వ్యక్తి మద్యం తాగి ఆ ఖాళీ మందు బాటిళ్లను మెట్లపైకి విసిరేస్తున్నట్లుగా చెబుతున్నారు. సోషల్ మీడియాలో కొందరు ఆ వీడియోను వైరల్ చేస్తున్నారు.. టీటీడీ ఈ అంశంపై స్పందించింది. నిజంగానే ఈ ఘటన తిరుమల శ్రీవారి సన్నిధిలో జరిగిందా..? ఇంకెక్కడైనా జరిగిందా అనేది క్లారిటీ ఇచ్చారు. సిసి కెమెరాల్లో అలిపిరి మెట్ల వద్ద జరిగినట్టు గుర్తించారు...ఈ ప్రాంతం తిరుమలకు సంభందించినది కాదని టిటిడి వివరణ ఇచ్చింది...తప్పుడు వార్తలు ప్రసారంపై చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు.

షైనింగ్ స్టార్స్ అవార్డులను ప్రదానం చేస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్, కలెక్టర్

ప్రతిభకు పట్టం 'షైనింగ్ స్టార్స్'

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

ప్రతిభకు పట్టం కట్టేలా, విద్యార్థులను ప్రోత్సహించేలా షైనింగ్‌స్టార్స్ అవార్డును ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ఇస్తున్నామని రెవెన్యూ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. మహతి ఆడిటోరియంలో జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరంలో నిర్వహించిన పదో తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదరికం వల్ల విద్యార్థులు చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశ్యంతో, విలువలతో కూడిన విద్యను తీసుకొచ్చేలా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని నాలెడ్జి హబ్‌గా మార్చేందుకు ప్రయత్నం జరుగుతోందన్నారు. కేజీ నుంచి పీజీ వరకూ విద్యావ్యవస్థలో ప్రక్షాళన దిశగా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ బడుల్లో విద్యాశాతం పెంచే దిశగా మౌలిక దసుపాయాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను ప్రోత్సహించే దిశగా షైనింగ్ స్టార్ అవార్డులు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. పదో గరతిలో ఉత్తమ మార్కులు సాధించిన 207 మంది విద్యార్థులకు, ఇంటర్‌లో 40 మందికి షైనింగ్ స్టార్స్ అవార్డుతో పాటు 20వేల నగదు, మెడల్స్ ఇచ్చామన్నారు. జిల్లావ్యాప్తంగా మండలాల వారీగా ఈ కార్యక్రమం జరుగుతోందన్నారు. 24 గంటలూ చదవడం కంటే, ఏకాగ్రతతో ప్రణాళికాబద్దంగా రెండు మూడు గంటలు చదివేతే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, సత్యవేడు ఎంఎల్‌ఎలు ఆరణి శ్రీనివాసులు, ఆదిమూలం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎంఎల్‌ఎ పులివర్తి నాని, కార్పొరేషన్ ఛైర్మన్లు ఎం.సుగుణమ్మ, నరసింహయాదవ్, పసుపులేటి హరిప్రసాద్, డిఇఒ కెవిఎన్ కుమార్, సర్వశిక్ష అభియాన్ సిఎంఒ సురేష్ పాల్గొన్నారు.

ఇందిరా ప్రియదర్శిని మార్కెట్లో సోలార్ సిసి కెమెరాలు ఏర్పాటు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తిరుపతి డిఎస్పి భక్తవత్సలం ఆధ్వర్యంలో ఈస్ట్ సీఐ శ్రీనివాస్ పర్యవేక్షణలో తిరుపతిలోని ఇందిరా ప్రియదర్శిని మార్కెట్ లో సోలార్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. రెండు రోజుల క్రితం ఎస్పీ వెజిటబుల్ మార్కెట్ లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని సమాచారం రావడంతో పూర్తి స్థాయిలో పరిశీలించారు. మార్కెట్ లోకి గుర్తు తెలియని వ్యక్తులు కొందరు వచ్చి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఈ సందర్భంగా మార్కెట్ వాసులు ఎస్పీ దష్టికి తీసుకువచ్చారు. ప్రజలు చెప్పిన వెంటనే స్పందించిన ఎస్పీ మార్కెట్ లోని కీలకమైన ఐదు ప్రదేశాలలో సోలార్ సిసి కెమెరాలు అమర్చారు. ఏవైనా అసాంఘిక కార్యకాలాపాలు చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 112కు కాల్ చేయాలని సూచించారు. ఇందిరా ప్రియదర్శిని విజిటబుల్ మార్కెట్‌తో పాటు శ్రీదేవి కాంప్లెక్స్, మల్లయ్యగుంట కట్ట, తాతయ్యగుంట, స్కావెంజర్స్ కాలనీలలో అధునాతన మాట్రిక్ థర్మల్ డ్రోన్‌తో పహారా ఏర్పాటు చేశారు. స్కావెంజర్స్ కాలనీలో గంజాయి సేవిస్తున్న నలుగురిని వెంబడించి, ఒకరిని అదుపులోకి తీసుకున్నారు.

బత్తినయ్య కోనలో కన్నప్ప మూవీ టీం

ప్రజాశక్తి -ఏర్పేడు

మండలంలోని ముసలి పేడు గ్రామ సమీపంలో శిఖరంపై వెలసిన బత్తినయ్య స్వామి కొండకు దర్శనార్థం కన్నప్ప మూవీ టీం విచ్చేసింది. మోదుగులపాలెం యువకులు కన్నప మూవీ టీంకు స్వాగతం పలికి హీరో విష్ణు ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మైలం దయాకర్, మంచు సుధాకర్ నాయుడు, మంచు మస్తాన్ నాయుడు, పులిపాటి చంద్రశేఖర్ నాయుడు పాల్గొన్నారు.

గూడూరులో..

తిరుపతిలో..

వెంకటగిరిలో..

విశాఖ ఉక్కు కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్, యంత్రాంగం

విశాఖ ఉక్కు పరిశ్రమలో తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని, ప్రైవేటీకరణ ప్రయత్నాలను విరమించుకోవాలని సిఐటియు, ఎఐటియుసి ఆధ్వర్యంలో తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ దగ్గర అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కె.రాధాక్రిష్ణ, సిపిఎం నగర కార్యదర్శి కె.వేణుగోపాల్ మాట్లాడుతూ ఎన్నో త్యాగాల ఫలితంగా ఏర్పాటైన విశాఖ ఉక్కు పరిశ్రమలో అత్యంత అమానవీయ పద్ధతుల్లో నాలుగువేల మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించారన్నారు. రెండో దఫా మరో 2600 మందిని తొలగించేందుకు సిద్ధమయ్యిందని, 1400 మంది పర్మినెంట్ కార్మికులను తగ్గించనుందన్నారు. ఎనిమిది నెలలుగా కార్మికులకు సగం జీతాలే చెల్లిస్తున్నారని, సొంత గనులు ఇవ్వకుండా మోసం చేస్తున్నారన్నారు. సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎన్.మాధవ్, నాయకులు బుజ్జి, చిన్న,

జిల్లావ్యాప్తంగా కార్మికసంఘాల నిరసనలు

మునిరాజ, రమేష్, టి.మురళి, ఎన్‌డి రవి, కెవై రాజా, వెంకటేష్, గోవింద్‌స్వామి పాల్గొన్నారు.

- **వెంకటగిరిలో...** తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.సిఐటియు జిల్లా నాయకులు వడ్డిపల్లి చెంగయ్య, నాయకులు ఎ.మంజుల, సుబ్రమణ్యం, పెంచలయ్య, నారాయణ, రత్నమ్మ, నవీన్, చందు, ఎల్లమ్మ పాల్గొన్నారు.
- **గూడూరు టౌన్‌లో...** టవర్‌క్లాక్ సెంటర్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు అధ్యక్షులు బివి రమణయ్య అధ్యక్షతన నిరసన తెలిపారు. అనంతరం సబ్‌కలెక్టర్ డిఎఒ శిరీషకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుట్టా శంకరయ్య, బి.రమేష్, వి.భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.
- **కెవిబిపురంలో..** తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. సిఐటియు ప్రాంతీయ కార్యదర్శి నాగలాపురం నాగరాజు, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్ పాల్గొన్నారు. నాయకులు మునస్వామి, బాబు, గోవిందమ్మ, మోహన్, శంకరయ్య, బుజ్జమ్మ పాల్గొన్నారు.
- **సత్యవేడులో..** ఎంఆర్ఒ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. సిఐటియు నాయకులు మెలుగు రమేష్ నాయకత్వం వహించారు. తిరుమలరెడ్డి, మునిస్వామి, కిష్టయ్య, రాము, సుబ్రమణి, చిరంజీవి, లక్ష్మి, శాంతి పాల్గొన్నారు.
- **ఏర్పేడులో..** సిఐటియు నాయకులు రంగయ్య నేతృత్వంలో నిరసన తెలిపారు. సి.వెంకటాద్రి, పి.అశోక్ పాల్గొన్నారు.
- **పుత్తూరు టౌన్‌లో..** సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్.వెంకటేష్, ఎఐటియుసి జిల్లా సమితి సభ్యులు డి.మహేష్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. నాయకులు నరసింహులు, విజయ్, నాగరాజు, రమేష్ పాల్గొన్నారు.
- **నాయుడుపేటలో** తహశీల్దార్ కార్యాలయం ఎదుట సీనియర్ అసిస్టెంట్ స్వర్ణలతకు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శివకవి ముకుందా, అబ్దుల్లా, వెంకయ్య, పుట్టయ్య, ముత్యాలయ్య పాల్గొన్నారు.

వీల్‌చైర్లు లేక వికలాంగుల ఇబ్బందులు

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)

జిల్లా నలుమూలల నుంచి ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు విచ్చేసిన జనం 242 అర్జీలను అందజేశారు. త్వరితగతిన పరిష్కారంచూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ సూచించారు. డిఆర్ఒ నరసింహులు పాల్గొన్నారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్రరెడ్డి, సుధారాణి, రోజ్‌మాండ్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కలెక్టరేట్‌లో సరిపడా వీల్‌చైర్లు లేకపోవడంతో నడవలేని స్థితిలో ఉన్న వికలాంగులు ఇబ్బందులు పడుతున్నారు. రెండు వీల్‌చైర్లు మాత్రమే ఉండడంతో మిగిలిన వికలాంగులు ఒత్తిడి చేస్తుండటం 'ప్రజాశక్తి' కి కనిపించింది. భోజనం చేసి తిరిగి ఇస్తామని చెప్పినా మిగిలిన వారు ఒప్పుకోని పరిస్థితి.

- 1994, జనవరి 16న తిరుపతి నగరంలో సర్వేనంబర్ 65/7లో ఐదు సెంట్ల చొప్పున స్థలాన్ని ఐదుగురు జర్నలిస్టులకు కేటాయించారని, అయితే 32 ఏళ్లుగా అధికారులను అడుగుతున్నా మార్కెట్ విలువ నిర్ధారించడం లేదని సీనియర్ జర్నలిస్టు జి.శ్రీధరన్ తెలిపారు.

- వికలాంగుల కోటాలో 2019, డిసెంబర్ వరకూ పింఛన్ మంజూరు అయ్యిందని, ఆ తరువాత తొలగించారని, తొలగించిన పింఛన్‌ను పునరుద్ధరించాలని, వందశాతం వికలాంగురాలినైనా పట్టించుకోవడం లేదని సులోచనలమ్మ (గోవర్ధనపురం, వరదయ్యపాలెం) వాపోయింది. కూటమి అధికారంలోకి వచ్చాక వ్యయప్రయాసలతో కలెక్టరేట్‌కు రావడమే తప్ప పింఛన్ మంజూరు చేయడం లేదని వాపోయారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 242 అర్జీలు

- తిరుపతి రూరల్ మండలం చిగురువాడ పంచాయతీ సర్పంచి ఎం.ప్రదీప్‌కుమార్ రెడ్డి కోట్ల రూపాయల నిధులను దుర్వినియోగం చేశారని తొమ్మిదో వార్డు సభ్యులు ఎం.కిరణ్‌కుమార్‌రెడ్డి వినతిపత్రం ఇచ్చారు. డిఎల్‌పిఒ పూర్తిస్థాయి విచారణ జరిపి క్యాష్‌బుక్‌లను పరిశీలించగా ప్రజాధనం దుర్వినియోగం అయ్యిందని తేటతెల్లమయ్యిందన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

మురుగునీరే తాగుతున్నాం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 35 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సప్తగిరినగర్‌లో రోడ్డు తవ్వేసి వేయకపోవడం వల్ల మురుగునీరు తాగుతున్నామని, ఎలుకలు లోడేస్తున్నాయని , సుందరయ్యనగర్ స్మశాన దారిలో వీధిదీపాలు ఏర్పాటు చేయాలని విద్యాపీఠం వద్దపెద్దకాల్వలో స్విమ్స్ వ్యర్థాలు వస్తున్నాయని, సినిమా థియేటర్‌లో పార్కింగ్ ఫీజు ఎక్కువగా ఉందని తదితర సమస్యలు వచ్చాయి. అదనపు కమిషనర్ చరణ్‌తేజ్‌రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య పాల్గొన్నారు.

రోడ్డును తవ్వి నాలుగు నెలలయ్యింది :సిపిఎం

నగర పాలక సంస్థ పరిధిలోని 34, 44 డివిజన్లలో తెలుగుగంగ నీటిలో డ్రైనేజీ నీరు కలిసి కలుషితం అవుతోందని, నాలుగు నెలల క్రితం రోడ్డును తవ్విన అధికారులు, ఇంతవరకూ రోడ్డు వేయలని సిపిఎం ఆధ్వర్యంలో స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, నగర కార్యదర్శి కె.వేణుగోపాల్ ఆధ్వర్యంలో కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఎస్ఆర్ కాలనీలోని రెఓడ్డును తవ్వి వదిలిపెట్టేశారని, తెలుగుగంగ నీటిలో డ్రైనేజీ నీరు కలిసి కలుషితమై ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. సుందరయ్యనగర్, సప్తగిరినగర్ ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, రోడ్డు మొత్తం గుంతలమయమై ప్రజలు నడవలేని స్థితిలో ఉందన్నారు. దోమల బెడద ఎక్కువగా ఉన్నందున రోజూ ఫాగింగ్‌చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి.బుజ్జి, ఎం.నరేంద్ర, ఆర్.మల్లికార్జునరావు పాల్గొన్నారు.

- మంచినీళ్లగుంటను పరిరక్షించాలని ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు, కలెక్టర్ వెంకటేశ్వరరావుకు, జేసీ బన్సల్‌కు కార్పొరేటర్ నరసింహాచారి వినతిపత్రం సమర్పించారు. స్విమ్స్, రుయా, బర్డ్‌ల్లో సరైన డ్రైనేజీ సిస్టమ్ లేదన్నారు.

ఎఎస్ఆర్ కాలనీలో నాలుగు నెలల క్రితం డ్రైనేజీ పైప్ తవ్వేసి వదిలేశారని సిపిఎం ఆధ్వర్యంలో ఫిర్యాదు

'ఎస్ఆర్' కళాశాల అక్రమాలపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - క్యాంపస్

నగరంలోని ఎస్ఆర్ జూనియర్ కళాశాల అక్రమాలపై ఉన్నతాధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు అక్బర్, రవి డిమాండ్ చేశారు. సోమవారం మధ్యాహ్నం కళాశాల ముందు నిరసన తెలిపారు. ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా విద్యా వ్యాపార కేంద్రంగా మార్చేశారన్నారు. కళాశాలలో పుస్తకాలు కచ్చితంగా కొనాలని నిబంధన పెట్టి ఒక్కో విద్యార్థి నుంచి 9500 పుస్తకాలకు, కోర్సు ఫీజు రూ.30వేలు వసూలు చేస్తున్నారన్నారు. ఆర్ఐఒ దృష్టికి తీసుకెళ్లగా కళాశాల్లో విజిట్ చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వినోద్, శివ, చరణ్, రమణ, యశశ్వి, తిమ్మప్ప పాల్గొన్నారు.

'ఆకాష్' ఇన్‌స్టిట్యూట్‌పై చర్యలు తీసుకోవాలి

కోచింగ్ సెంటర్‌పేర్లతో కళాశాల నడుపుతున్న ఆకాష్ ఇన్‌స్టిట్యూట్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి.ఉదయ్‌కుమార్, సి.ప్రవీణ్‌కుమార్ డిమాండ్‌చేశారు. కోచింగ్ సెంటర్లు మాఫియాగా ఏర్పడి ఇంటర్ కాలేజీలతో మిలాఖత్ అయ్యి లాంగ్‌టర్మ్, షార్ట్‌టర్మ్ పేరుతో లక్షల్లో పెద్దఎత్తున ఫీజులు దండుకుంటున్నారని విమర్శించారు. ఓంరాజు, మోహన్, గ్రేస్ పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులు బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌లో 24 మున్సిపల్ ప్రాథమిక పాఠశాలల్లో ప్రధాన ఉపాధ్యాయ పోస్టులు భర్తీ అయ్యాయి. వీరు సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇందులో డి.రామానాయుడు మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఎద్దల హేమాద్రిబాబు, బేరివీధి ప్రధానోపాధ్యాయులుగా ఎన్.భానుమతి, కొర్లగుంటకు ఎస్.ఖాదర్‌బాష, ఎస్‌టివి నగర్‌కు పి.గోపాల్, సప్తగిరి నగర్‌కు ఎం.కిరణ్మయి బాధ్యతలు స్వీకరించారు. వీరిని యుటిఎఫ్ నగర కమిటి సభ్యులు అభినందనలు తెలిపారు.

ఆదర్శ పాఠశాల విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డు

షైనింగ్ స్టార్ అవార్డులు స్వీకరించిన విద్యార్థులు

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: మండలంలోని ఆదర్శ పాఠశాలలో పదో తరగతి లో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణులైన విద్యార్థులు షైనింగ్ స్టార్ అవార్డులకు ఎంపిక య్యారని ఆ కళాశాల ప్రిన్సిపల్ బిటి శ్రీదేవి తెలిపారు. సోమవారం తిరుపతి మహతి ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంకటేశ్వర్, డీఈఓ. చేతుల మీదుగా విద్యార్థులు ఈ అవార్డులు అందుకున్నారని ప్రిన్సిపల్ తెలిపారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు.

ఈఏపీసెట్ ఫలితాల్లో శ్రీ శివాని విద్యార్థుల ప్రతిభ

అభినందన సభలో పాల్గొన్న విద్యార్థులు

ప్రజాశక్తి గూడూరు టౌన్ : ఇంజనీరింగ్, వ్యవసాయ కోర్సు ల్లో ప్రవేశా నికి నిర్వ హించిన ఈఏపీ సెట్ ఫలితా లలో శ్రీ శివాని స్టడీ సర్కిల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించడంతో సోమవారం అభినందన సభ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రగతి సేవాసంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, శ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మయూరి శ్యామ్ యాదవ్‌లు విచ్చేసి విద్యార్థులను అభినందించారు. కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ శివానీ విద్యార్థులు రాష్ట్రస్థాయి 6396, 14334, 15100, 15282, 15677, 17794, 18360, 20417, 20685, 21654, 21751 ర్యాంకులతో పాటు మొత్తం 113 మంది రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : మున్సిపాల్టీ పరిధిలోని ప్రముఖ వేదవ్యాస పాఠశాల సమీపంలో ఉన్న బి ఎస్ క్రీడా అకాడమీ ఆధ్వర్యంలో ప్రముఖ హాస్పిటల్ అన్నా గౌరీ సహకారంతో సోమవారం మెగా ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 50 మంది స్పోర్ట్స్ క్రీడాకారులు , పట్టణ యువత రక్తదాన శిబిరంలో పాల్గొని, రక్తదానం చేశారు. రక్త దాతలకు స్పోర్ట్స్ క్లబ్అండ్ వైద్య నిర్వాహకులు ఫ్రూట్స్, జ్యూస్ అందించారు. అన్నా గౌరీ హాస్పిటల్ వారు దాతలకు సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో బిఎస్ స్పోర్ట్స్ క్లబ్ సిబ్బంది, అన్నా గౌరీ హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తోతాపురి మామిడి కొనుగోలుపై సమావేశం

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని రస ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ గాజుల పెళ్లూరు కంపెనీ లో తోతాపురి మామిడి కొను గోలుపై సోమవారం సమావేశం నిర్వ హిం చారు. చుట్టు పక్కల రైతుల వద్ద రస ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మద్దతు ధర రూ.12కు కొనుగోలు చేస్తుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారిణి భారతి తెలిపారు. ఈ కార్యక్రమంలో శారద వీఆర్వో భాస్కర్ రెడ్డి వెంకటేశ్వర్లు, రైతు సేవా సిబ్బంది భరత్ పాల్గొన్నారు.

శ్రీ ప్రగతి విద్యార్థికి షైనింగ్ స్టార్స్ అవార్డు

ప్రజాశక్తి -కోట : కోట మండలంలో షైనింగ్ స్టార్స్ అవార్డులు అత్యధికం గా శ్రీ ప్రగతి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులు కైవసం చేసుకున్నారని ఆ విద్యాసంస్థల ఛైర్మన్ పసుపులేటి కిషోర్ తెలిపారు. తిరుపతి మహతి ఆడిటోరియంలో కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా శ్రీ ప్రగతి విద్యార్థులు పిసాత్విక్, జి అక్షిత, ఎమ్ రిత్విక్, శ్రీకృష్ణ అవార్డులు స్వీకరించారు. ఒక్కొక్కరికి 20 వేల రూపాయల నగదు పురస్కారం లభించింది. ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల సాధన, శ్రీ ప్రగతి విద్యానికేతన్ స్కూల్ ప్రణాళిక బద్ధమైన విద్యాబోధనకు నిదర్శనమని, అందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినంద నీయులని ఆ విద్యాసంస్థల ఛైర్మన్ పసుపులేటి కిషోర్ ప్రశంసించారు.

ఏర్పేడు : ఏర్పేడు మండలం పల్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి పదవ తరగతిలో 540 మార్కు లు సాధించినందుకు తులసికి ప్రతిభ అవార్డు దక్కింది. సోమవారం మహతి ఆడిటో రియం లో జిల్లా ఇన్‌ఛార్జి, మంత్రి అనగాన సత్యప్రసాద్, కలెక్టర్ వెంకటేశ్వర్లు చేతుల మీదగా షైనింగ్ స్టార్ అవార్డును తులసికి అందించారు.

బాపూజీ విద్యార్థులు

ఏర్పేడు : ఏర్పేడు మండలంలోని పాపానాయుడు పేట బాపూజీ విద్యా సదన్ లో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ఆరుగురు విద్యార్థులు షైనింగ్ స్టార్స్ అవార్డులు అందుకున్నారు. వీరిలో రెడ్డివారి జ్ఞాన శ్రీ, వెంకటగిరి అభిష్, రావిళ్ళ మహిమ, రెడ్డివారి ప్రతాపరెడ్డి, నందమూరి ముజాహిత్, బొందా రితిక లకు జిల్లా ఇన్‌ఛార్జి, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ల చేతుల మీదుగా అందించారు.

అధ్యాపకుల పుస్తకాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి - క్యాంపస్ : ఈ ఉత్కర్ష మహోత్సవంలో విశ్వవిద్యాలయం గణిత విభాగ అధ్యక్షులు, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ప్రొఫెసర్ వి రమేష్ బాబుచే రచించిన "వేదిక్ మ్యాథమెటిక్స్" అనే గ్రంథాన్ని ఆవిష్క రించారు. 'శ్రీ చైతన్య ఫిలాసఫీ' అనే గ్రంథాన్ని గురుదక్షిణ హాల్‌లో విచ్చేసిన అతిథులు గ్రంథాలను ఆవిష్కరించి, ఈ గ్రంథాలు భావి తరానికి ఉపయోగపడే ముఖ్యమైన విషయాలతో పొందుపరిచి నవని సూచించారు.

బాలాజీ రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: టిడిపి యువనేత, విద్యావంతుడు వై.బాలాజీ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, బొజ్జల రిషితా రెడ్డి, బొజ్జల బృందమ్మ సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయన్ను శుభాకాంక్షలతో ముంచెత్తారు. బాలాజీ రెడ్డి యుక్త వయసు లోనే మొక్కవోని పట్టుదలతో గత ప్రభుత్వ హయాంలో వేధింపులను ఎదుర్కొన్నారు. తద్వారా బొజ్జల కుటుంబానికి దగ్గరయ్యారు.

కబ్జా భూముల పరిశీలన

ప్రజాశక్తి -కోట : ఆక్రమణకు గురైన సిజెఎస్ఎఫ్ భూములను కోట తహశీల్దారు కటారి.జయ జయ రావు సోమవారం క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కోట మండలంలోని చెందోడు గ్రామం, గూడలి గ్రామ రెవెన్యూ పరిధిలోని 249 నుండి 291-3 లో ఉన్న సిజెఎస్ఎఫ్ భూములు ఆక్రమణకు గురైనట్లు ఇటీవల ఓ పత్రికలో వార్త రావడం తెలిసిందే.ఈ సందర్భంగా స్పందించిన కోట తహశీల్దార్ కటారి.జయ జయ రావు సోమవారం ఆక్రమణకు గురైన ఆ ప్రదేశానికి వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించడంతో అక్కడ కొంతమంది భూస్వాములు ఇటీవల ఫెన్సింగ్ వేసి కబ్జా చేసినట్లు ప్రత్యక్షంగా పరిశీలిం చారు. దీంతో సంబంధిత వీఆర్వో,సర్వేయర్ లను పరిశీలించి తక్షణమే ఎవరి పేర్ల మీద ఎంజాయ్మెంట్ లో ఉన్నాయో, గతంలో ఎవరికైనా పట్టాలు ఇచ్చి ఉన్నాయా లేదా అనే కోణంలో విచారణ చేసి వాటి వివరాలను తమకు తెలపాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీనివాసులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో ముందడుగుకు.. విజన్ డాక్యుమెంట్ జిల్లా యూనిట్లు: మంత్రి అనగాని

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): వికసిత్ భారత్ 2047, స్వర్ణ ఆంధ్ర 2047 లో భాగంగా రాష్ట్రంలోని 26 జిల్లాల్లో 175 నియోజకవర్గాల పరిధిలో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లను ప్రారంభించి తద్వారా రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి చేపట్టిన ప్రణాళికను అమలుచేసి అన్ని రంగాల్లో రాష్ట్రం ముందడుగు వేసే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లో కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ విష్ణువర్ధన్ రాజు ఇతర అధికారులతో కలిసి ముఖ్యమంత్రితో వర్చువల్ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విసిలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ జిల్లా, నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాల ఏర్పాటుతో స్వర్ణాంధ్ర-2047 విజన్ సాకారానికి శ్రీకారం చుట్టామని, నియోజక వర్గ స్థాయిలో ఎమ్మెల్యేలకు ఇప్పటివరకు ప్రభుత్వ కార్యాలయం లేదని, ఇప్పుడు విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ల ఏర్పాటుతో ఆ లోటు తీరిందన్నారు. జిల్లా, నియోజకవర్గంలో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాలు పూర్తిస్థాయిలో పనిచేస్తాయని, ఒక్కో కార్యాలయ నిర్వహణకు రూ.10 లక్షలు అందిస్తా మన్నారు. కార్యాలయం ఏర్పాటుతో పాటు 9 మందితో బృందం కూడా ఇస్తున్నామని, ఇక విజన్ అమలును తర్వాత స్థాయికి తీసుకువెళ్లాల్సింది మీరేనని ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, అధికారులను ఉద్దేశించి ముఖ్యమంత్రి అన్నారు. ఎమ్మెల్యేలకు ఇది ఒకమంచి అవ కాశ మని, దీన్ని సద్వినియోగం చేసుకో వాలని, ప్రజల్ని భాగస్వామ్య మయ్యేలా చేయాల న్నారు. మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లా డుతూ విజన్ డాక్యుమెంట్ సాధ్యం చేం దుకు 10 సూత్రాలు , 7 జీరోస్ ఎమినేట్ తో అన్ని రంగాల్లో ముందంజలో ఉండేందుకు జిల్లా, నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లను ముఖ్యమంత్రి ప్రారంభించా రన్నారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా వివిధ రంగాలలో శిక్షణ పొందిన మహిళలకు మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందించారు. ఈ వీసీ కార్యక్ర మంలో జేసీ శు భం బన్సల్, డి.ఆర్.ఓ. నరసింహులు పాల్గొన్నారు.

మామిడికి గిట్టుబాటు ధర కల్పించండి: సిపిఎం

నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం, రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి -కెవిబిపురం: మామిడి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్ధన్ డిమాండ్ చేశారు. సోమవారం కెవిబిపురం తహశీల్దారు కార్యాలయం వద్ద మామిడి రైతులతో కలిసి సిపిఎం, రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దాసరి జనార్ధన్ మాట్లాడుతూ ప్రభుత్వం మొక్కుబడిగా సమీక్షలు చేసి పత్రికా ప్రకటనతో సరిపెట్టుకుంటోందని ప్రభుత్వం ప్రకటించిన కిలో 12 రూపాయలకు కొనుగోలు చేయడం లేదని విమర్శించారు. గుజ్జు పరిశ్రమ యజమానులు నాలుగు నుంచి ఐదు రూపాయలకు మాత్రమే కిలో మామిడిని కొనుగోలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కలెక్టర్ ప్రైవేట్ ఫ్యాక్టరీల యాజమాన్యాలను కిలో 12 రూపాయలు వంతన కొనుగోలు చేసి అందులో ఎనిమిది రూపాయలు పరిశ్రమ యజమానులు, నాలుగు రూపాయలు ప్రభుత్వం చెల్లించే విధంగా ఒప్పందం జరిగినప్పటికీ ఆ ఒప్పందాన్ని ఫ్యాక్టరీల యజమానులు కాలరాసి వారి ఇస్టానుసారం అతి తక్కువ రేట్లకు కొనుగోలు చేస్తూ రైతులను దోచుకుంటున్నారని విమర్శించారు. మామిడి రైతులు లక్షల రూపాయలు పురుగు మందులు చల్లి సంవత్సరం పాటు కాపాడిన పంటను ఫ్యాక్టరీల యజమానులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ దోపిడీ చేస్తున్నారన్నారు. తక్షణమే ప్రభుత్వం ఒప్పందం ప్రకారం 12 రూపాయలు వంతున కిలో మామిడిని కొనుగోలు చేయాలని కోరారు. లేకుంటే ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కెవిబి పురం ప్రాంతీయ కార్యదర్శి నాగలాపురం నాగరాజు, రైతు సంఘం మండల కార్యదర్శి శంకరయ్య, బిఎస్‌పి జిల్లా ఉపాధ్యక్షులు పరుశురాం, రైతు నాయకులు పురుషోత్తం, బుజ్జమ్మ, బాబు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎత్తుకు తగ్గ బరువు ఆరోగ్య లక్షణం

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టరు రమ్య

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : మన ఎత్తుకు తగ్గ బరువు లేదా ఎత్తులో సగం పొట్ట చుట్టు కొలత ఉండడం ఆరోగ్య లక్షణమని అమర్ రాజా హాస్పిటల్ డాక్టర్ రమ్య పేర్కొన్నారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరాజా హాస్పిటల్ డాక్టర్ రమ్య మాట్లాడుతూ వయస్సు పెరిగేకొద్దీ కండ బలం, ఎముకల బలం కోసం మంచి పౌష్టికాహారం క్రమ బద్ధమైన వ్యాయామం అవసరమన్నారు. ఈ వైద్య శిబిరంలో ఉచిత వైద్య సలహాలతో పాటు విశ్రాంత ఉద్యోగులు అందరికీ బిపి, షుగర్ పరీక్షలు చేశారు. ఉద్యోగ విరమణ చేసిన సభ్యులు హేమలత, కుమరవేలు ను అధ్యక్షులు గుణశేఖర్ రెడ్డి సన్మానించారు. మిగిలిన విశ్రాంత ఉద్యోగులను సంఘంలో చేర్పించాలని అధ్యక్షులు సూచించారు. విశ్రాంత తెలుగు పండితులు జయరామరాజు తమ గురువుల గౌరవార్థం భవన నిర్మాణానికి 50 వేల రూపాయలు విరాళం అందించారు. విశ్రాంత ఎక్సైజు సబ్ ఇన్‌స్పెక్టర్ హనుమంతరావు భోజన వసతి కల్పించారు. ఈ సమావేశం లో కుప్పయ్య, కృపావరమ్మ, యుగంధర్‌రాజు, రవి శంకర్, రమేష్, వెంకట కృష్ణంనాయుడు, రామచంద్ర రాజు, అరుణాచలం, భాస్కర్ రెడ్డి, వెంకట్రామయ్య, మేకల సుబ్రమణ్యం, మనోహర్ నాయుడు, లోకేశ్వరి పాల్గొన్నారు.

కొమ్మినేని శ్రీనివాసరావుపై ఫిర్యాదు

పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న టిడిపి నాయకురాళ్లు

ప్రజాశక్తి -రామచంద్రపురం (చంద్రగిరి): సాక్షి న్యూస్ ఛానెల్‌లో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి, మహిళలపై తీవ్ర అభ్యంతరకరమైన, పరువు నష్టం కలిగించే ప్రకటనలు చేసినందుకు జర్నలిస్ట్ కృష్ణంరాజుపై , యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావుపై చంద్రగిరి నియోజవర్గ టిడిపి మహిళా విభాగం నాయకురాళ్లు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సాక్షి ఛానల్ నుండి టెలికాస్ట్ ఫుటేజ్‌ను సాక్ష్యంగా తీసుకొని కృష్ణం రాజు, కొమ్మినేని శ్రీనివాసరావు, భారతి రెడ్డిపై నేరం నమోదు చేయాలని, ఇలాంటి పరువు నష్టం కలిగించే, స్త్రీ ద్వేషపూరిత కంటెంట్‌ను ప్రసారం చేసినందుకు, విస్తరించినందుకు ఛానల్‌పై చర్య తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా నాయకురాలు, ఎద్దుల గుణసుందరి, సుగుణమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

పుత్తూరులో

పుత్తూరు టౌన్ : మహిళలను అవమానపరిచిన భారతి రెడ్డి క్షమాపణ చెప్పాలని చిత్తూరు పార్లమెంటరీ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ ప్రసన్న పేర్కొన్నారు. తెలుగు మహిళలు వడమాల పేట జాతీయ రహదారిపై సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్ల మెంట్ అధికార ప్రతినిధి ధనుంజయ నాయుడు, హేమవతి, రజిని, మోహన, జానా వెంకటయ్య, రవి రెడ్డి, గురునాథం శెట్టి, ఢిల్లీ ప్రసాద్, కుమార్, వినోద్, చైతన్య, దుర్వాసులు, మహిళలు పాల్గొన్నారు.

రీసర్వేతో భూసమస్యలు పరిష్కారం: తహశీల్దారు

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: భూముల రీ సర్వే తో భూసమస్యల పరిష్కారం అవుతా యని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ శ్రీదేవి పేర్కొన్నారు. సోమవారం తిమ్మ భోపాలపురంలో రెవెన్యూ అధికారులు రీ సర్వే చేపట్టిన భూముల రీ సర్వేకు సంబంధించి గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూముల రీ సర్వేతో భూవివాదాలు పరిష్కరం అవుతాయని, భూముల రీసర్వే రైతులకు ఓ వరమని, రైతులందరూ భూముల రీసర్వేకు సహ కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్, డి టీ చంద్ర బాబునాయుడు, ఆర్ఎ నల్లయ్య, సర్వేయర్ రాజ్కుమార్, విఆర్ లు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థి కార్తీక్‌కు అవార్డు ప్రదానం

అవార్డు స్వీకరిస్తున్న కార్తీక్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఇంటర్‌లో నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థి టి కార్తీక్ 989 మార్కులు సాధించడంతో సోమవారం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంచి మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించాలని అవార్డు ప్రదానంతో పాటు నగదు బహుమతి ఇవ్వాలని నిర్ణయించిన విషయం విదితమే. తన కుమారుడు కష్టపడి చదివి జిల్లా పెద్దల చేతుల మీదుగా అవార్డు అందుకోవడంతో తండ్రి గుణపాలన్ ఆనందం వ్యక్తం చేశారు.

చంద్రగిరి అభివృద్ధి ఆదర్శవంతం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి -రామచంద్రాపురం(చంద్రగిరి): విజన్ యాక్షన్ ప్లాన్‌తోనే చంద్రగిరి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తానని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఏపీ సచివాలయం వర్చువల్ విధానంలో నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్‌పై సోమవారం మధ్యాహ్నం సమీక్షించారు. ఎమ్మెల్యే పులివర్తి నాని చంద్రగిరి ఎంపీడీవో ఆఫీసులో నియోజకవర్గ యాక్షన్ ప్లాన్ పర్చువల్ మీటింగ్ లో పాల్గొన్నారు. విజన్ ప్లాన్‌తో చంద్రగిరిని ఆదర్శవంతంగా మారుస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్మోహన్, చంద్రగిరి తహశీల్దారు శివరామ సుబ్బయ్య, చంద్రగిరి నియోజకవర్గం లోని ఆరు మండలాల ఎంపీడీవోలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

తిరుపతిలో బ్రిడ్జ్‌స్టోన్ ఇండియా సెలెక్ట్ స్టోర్ ప్రారంభం

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిన బ్రిడ్జ్‌స్టోన్ గ్రూప్ అనుబంధ సంస్థ బ్రిడ్జ్‌స్టోన్ ఇండియా తిరుపతిని రేణిగుంట రోడ్డులో ఆటోనగర్ ఎదురుగా బిజినెస్ డైరెక్టర్ రాజీవ్ శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సదుపాయాలతో ఉన్న రాజ్ టైర్స్ స్టోర్ వినియోగదారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. టైర్లు వాహనానికి, రోడ్డుకు మధ్య ఏకైక సంబంధాన్ని చూపిస్తుందన్నారు. టైర్లతో పాటు అనుబంధ సేవలు కూడా అందిస్తాయని తెలిపారు.

ఘనంగా బొజ్జల రిషితా రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం శ్రీకాళహస్తి నియోజకవర్గం వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి కార్యకర్తలు, తెలుగు మహిళలు పెద్ద ఎత్తున సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఊరందూరులో పెద్ద ఎత్తున తరలివచ్చిన అభిమానుల మధ్య రిషితా రెడ్డి భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్, తడ, సూళ్లూరుపేట: పూర్వీకులు అందించిన పురాతనమైన యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఎంఎల్‌ఎ ఆరణి శ్రీనివాసులు అన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా నగర పాలక సంస్థ కార్యాలయం నుంచి రామచంద్ర పుష్కరిణి వరకూ అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కమిషనర్ మౌర్య మాట్లాడుతూ విశాఖలో జరిగే కార్యక్రమానికి నగర పాలక సంస్థ పరిధిలో 75వేల మంది రిజిస్టర్ చేసుకున్నారని, ఈ సంఖ్య లక్షకు చేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహయాదవ్, వూక విజయకుమార్, రుద్రకోటి సదాశివం, ఆర్‌సి మునికృష్ణ పాల్గొన్నారు.

– తడలో ప్రాథమిక పాఠశాల నుంచి తడ బజారులోని బస్టాప్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు రఘురెడ్డి, ఎంపిడిఒ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

– సూళ్లూరుపేట పురపాలక కార్యాలయం నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఎంఎల్‌ఎ డాక్టర్ నెలవల విజయశ్రీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. కమిషనర్ కె.చిన్నయ్య పాల్గొన్నారు.

కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-సూళ్లూరుపేట: సూళ్లూరుపేట పట్టణంలోని రోటరీ హాల్‌లో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని సోమవారం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలపడటానికి ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు కుట్టు మిషన్ల శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

బడుగు, బలహీన వర్గాల సేవకే అంకితం: ఎమ్మెల్యే

గాలి ముద్దుకృష్ణమనాయుడు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : నిత్యం పేద, బడుగు బలహీన వర్గాల ప్రజాసేవ కోసమే పనిచేసి సేవలు అందించిన మహనీయుడు, ప్రజల మనిషి మాజీ మంత్రి గాలి ముద్దుకృష్ణమ నాయుడు అని, తాను ఆయన అడుగు జాడల్లోనే నడుస్తానని నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు. గాలి ముద్దుకృష్ణమ నాయుడు 79వ జయంతి సందర్భంగా స్థానిక కార్వేటినగరం రోడ్డులో ముద్దుకృష్ణమనాయుడు, అన్నా క్యాంటీన్ వద్ద ఎన్ టి ఆర్ విగ్రహాలను ఎమ్మెల్యే సోమవారం ఆవిష్కరిం చారు. కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. నియోజక వర్గంలో ముద్దుకృష్ణమ నాయుడు అభిమానులు ఆయన విగ్రహాలు మూడుచోట్ల ఏర్పాటు చేశారు. అనం తరం మధ్యాహ్నం పేదలకు అన్న దానం చేపట్టారు. ఈ కార్యక్ర మంలో పుత్తూరు పట్టణ టిడిపి అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎన్ ఎన్ ధనపాల్, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య, మార్కెట్ కమిటీ ఛైర్మన్ డిఎస్‌గణేష్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ బిసిఆర్ యుగంధర్, కరుణాకరన్, రూరల్ అధ్యక్షులు బాలాజీ, వెంకటేష్, మాజీ ఎంపీపీ టిడిపి నాయకులు డిఎన్ ఎలుమలై అమ్ములు, టిడిపి చిత్తూరు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు చినబాబు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

యువకుడు అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: యువకుడు అనుమానాస్పద రీతిలో మృతి చెందిన ఘటన సోమవారం తిరుపతిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. తిరుపతి రూరల్ పరిధిలోని శ్రీనివాస పురంలో ఓ యువకుడు అనుమానాస్పద రీతిలో మృతి చెందాడు. మృతుడు ఉప్పలమాలపల్లిలో నివాసముంటున్న సాయి (26)గా పోలీసులు గుర్తించారు. ఆదివారం అర్ధరాత్రి స్నేహితులతో కలిసి మద్యం తాగి ఫోన్లో గట్టిగా కేకలు వేశాడు. ఏం జరిగిందని స్నేహితులు ప్రశ్నించగా 'పర్సనల్ విషయం' అని మాట దాటవేశాడు. ఉదయం ఇంటి పక్క సందులో గాయాలతో పడి ఉండడాన్ని స్థానికులు గమనించారు. ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు వైద్యుడు పేర్కొన్నాడు. మృతుడు సాయి పుత్తూరుకు చెందిన భార్గవితో వివాహం చేసుకొని ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మద్యం మత్తులో ప్రమాదం జరిగిందా..? లేక ఆత్మహత్యకు పాల్పడ్డాడా? మృతికి మరేవైనా కారణాలు ఉన్నాయా ..? అన్న కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు.

14 కొత్త నగరాల్లో రాపిడో సేవలు ప్రారంభం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

దేశంలోని ప్రముఖ రైడ్‌హైలింగ్ ప్లాట్‌ఫామ్ అయిన రాపిడో, ఆంధ్రప్రదేశ్‌లో తన కార్యకలాపాలను మరింత విస్తరించడంలో భాగంగా, 14 కొత్త నగరాల్లో బైక్ టాక్సీ, ఆటో సేవలను ప్రారంభించింది. ఒంగోలు, విజయనగరం, ఏలూరు, మదనపల్లె, మచిలీపట్నం, చిత్తూరు, శ్రీకాకుళం, భీమవరం, గుడివాడ, నరసరావుపేట, నంద్యాల, తెనాలి, తాడేపల్లిగూడెం, తాడిపత్రి నగరాల్లో ఈ వ్యూహాత్మక విస్తరణతో, రాపిడో ఇప్పుడు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో యాప్ ఆధారిత మొబిలిటీ సేవలను అందిస్తున్నదని రాపిడో సహ వ్యవస్థాపకుడు పవన్ గుంటుపల్లి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇది దేశవ్యాప్తంగా 500 నగరాల్లో సేవలు విస్తరించాలని రాపిడో లక్ష్యంగా పెట్టుకున్న దిశలో, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రైతులకు సబ్సిడీ డ్రోన్ పంపిణీ

ప్రజాశక్తి- సత్యవేడు: విజన్ 2049 తో రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆకాక్షించారు. సోమవారం సత్యవేడు లో విజన్ 2049 పై ముఖ్యమంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులు, ప్రజాప్రతి నిధుల తో కలిసి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొన్నారు. రూ.10 లక్షలు విలువ చేసే డ్రోన్ పరికరం 80 శాతం సబ్సిడీ తో రూ.2 లక్షలకే రైతులకు పంపిణీ చేశారు.

Before The Principal Motor Accident Claims Tribunal : Nellore
I.A.No.1330 / 2024
M.V.O.P.No. 203 / 2022

Maddali Sathish Babu @ Maddali Satish Babu - Petitioner / Claimant
Versus
1. Kolakatla Sunil
and 3 others - Respondents / Respondents

Notice

To,
R4. Pothanaboina Sudheer Babu, S/o **Radhakrishna Murthy,** Regd. Owner of the Mahindra Bolero bearing No.AP-26-M-4380, R/o Mambattu (V), Tada Mandal, Tirupathi District.

పై నెంబరున పిటిషనరు / క్లయిమెంట్ పై M.V.O.P.No. 203 / 2022 అను కేసులో మిమ్మల్ని ప్రపోజ్డ్ పార్టీ (4వ రెస్పాండెంట్) గా చేర్చుమని కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే18-06-2025ది** కి వాయిదా వేసియు న్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎ.వి.ఎస్.రవీంద్ర కుమార్, బి.ఎ., బి.ఎల్.,
పిటిషనరు / క్లయిమెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

Before The Principal Motor Accident Claims Tribunal : Nellore
I.A.No.1329 / 2024
M.V.O.P.No. 202 / 2022

Pavani Srinivasulu - Petitioner / Claimant
Versus
1. Kolakatla Sunil
and 3 others - Respondents / Respondents

Notice

To,
R4. Pothanaboina Sudheer Babu, S/o **Radhakrishna Murthy,** Regd. Owner of the Mahindra Bolero bearing No.AP-26-M-4380, R/o Mambattu (V), Tada Mandal, Tirupathi District.

పై నెంబరున పిటిషనరు / క్లయిమెంట్ పై M.V.O.P.No. 202 / 2022 అను కేసులో మిమ్మల్ని ప్రపోజ్డ్ పార్టీ (4వ రెస్పాండెంట్) గా చేర్చుమని కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే18-06-2025ది** కి వాయిదా వేసియు న్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎ.వి.ఎస్.రవీంద్ర కుమార్, బి.ఎ., బి.ఎల్.,
పిటిషనరు / క్లయిమెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

Before The Principal Motor Accident Claims Tribunal : Nellore
I.A.No.1328 / 2024
M.V.O.P.No. 201 / 2022

Thalluri Naresh - Petitioner / Claimant
Versus
1. Kolakatla Sunil
and 3 others - Respondents / Respondents

Notice

To,
R4. Pothanaboina Sudheer Babu, S/o **Radhakrishna Murthy,** Regd. Owner of the Mahindra Bolero bearing No.AP-26-M-4380, R/o Mambattu (V), Tada Mandal, Tirupathi District.

పై నెంబరున పిటిషనరు / క్లయిమెంట్ పై M.V.O.P.No. 201 / 2022 అను కేసులో మిమ్మల్ని ప్రపోజ్డ్ పార్టీ (4వ రెస్పాండెంట్) గా చేర్చుమని కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే18-06-2025ది** కి వాయిదా వేసియు న్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎ.వి.ఎస్.రవీంద్ర కుమార్, బి.ఎ., బి.ఎల్.,
పిటిషనరు / క్లయిమెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the Senior Civil Judge : Gudur
S.O.P.No. 66 / 2025

1. **Kakuturi Nikhil,** S/o Late **Sudhakar,** Hindu, aged 22 years
2. **Kakuturi Akhila Priya,** D/o Late **Sudhakar,** Hindu, aged 20 years, Both are D.No.18-252, Gajula Street, Venkatagiri Municipality, Tirupati District.- Petitioners

Vs

Nill - Respondent

జనరల్ నోటీసు

పై నెంబరుగల పిటిషన్‌లో పిటిషనర్లుకు తండ్రి గారైన కాకుటూరి సుధాకర్ గారు ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. వాకాడు డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తూ తే13-06-2024దిన చనిపోయినందున, సదరు సుధాకర్ గారికి రావలసిన డెత్ బెనిఫిట్స్ వగైరాలు తీసుకొనుటకు గాను పిటిషనర్లును వారసులుగా గుర్తించి పిటిషనర్లు పేరిటకి వారసత్వపు సర్టిఫికేట్ మంజూరు చేయమని కోరుతూ పై పిటిషనర్లు పై తెలిపిన కోర్టులో ఎస్.ఓ.పి. నెం.66/2025 ను దాఖలు చేసియున్నందున, సదరు పిటిషన్‌పై ఎవ్వరికైనను ఆక్షేపణలు ఉన్నయెడల **తే16-06-2025** దిన ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినదిగా యిందు మూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

వనం ప్రసాద్, ఎల్.ఎల్.ఎం.,
పిటిషనర్లు తరపు అడ్వకేటు, గూడూరు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS, TIRUPATI
ARC No.80 / 2024

M/s.Margadarsi Chit Fund Pvt. Ltd., Tirupati Rep. by its Manager / Foreman ..Disputant
V/s
Mrs.R.Hemalatha & Others ...Opponents

Notice to Opponent No.3 & 7

Opp.No.3) Mr.D.Balasubramanyam, S/o.D.Narayana, aged 46 Years, D.No.22-8-179/2A/501, Sai Hill View Residency, 10th Cross, Upadhayaya Nagar, Tirupati, Tirupati District- 517501. (Business Address : Biryani Food Courts (Hotel), Opp. Devendra Theatre (C.S)., Ashoknagar, Tirupati, Tirupati District -517501

Opp.No.7) Mr.V.A.Prasad Rao, S/o.V.Papa Naidu, aged 62 Years, H.No.18-8-3/2, Madhura Nagar, Tirupati, Tirupati Dist- 517501

Please take notice that the above Dispute is posted to 03-07-2025 for your appearance before the above said Honourable Deputy Registrar Office, Tirupati at 10:30 A.M., either in person or through an Advocate and raise your objections if any, failing which the case will be decided in your absence, as exparte.

Hearing Date : 03-07-2025

K.RAMESH BABU
Advocate, Tirupati. Cell No.9440095932

IN THE COURT OF THE III ADDITIONAL DISTRICT JUDGE : TIRUPATI
O.S. No. 76 of 2016

1. K.Krishna Reddy (Died),
2. K. Damodhar Reddy son of Late K.Krishna Reddy, ...Plaintiffs

Vs.

Pulicherla Lakshminarayana Reddy (Died). and five others ...Defendants

NOTICE IN THE ABOVE CASE TO THE 4th DEFENDANT

Address of the 4th Defendant,
P. Latha, D/o late P. Lakshminarayana Reddy, Hindu, aged about 54 years. House Wife, residing at Bank Colony, near the house bearing D.No.22-7-47, Opposite to the Hotel Guest Linedays, Akkarampalle Road, Tirupati town, Tirupati Urban Mandal, Tirupati District.

Madam.

The above Suit in O.S.No.76/2016 is filed by the Plaintiffs against you and others, as Defendant No.4 in the amended plaint in the above suit and the above suit is posted to 24.06.2025 for your appearance either in person or through an Advocate at 10.30 a.m. in the above court. If you fail to attend the above Court on that day, the above matter will be decided by the Hon'ble Court according to law.

Sd/- G . SUBRAMANYAM,
ADVOCATE FOR PLAINTIFFS,
TIRUPATI.

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE OF TIRUPATI
O.S.No.326 of 2019

A.Subbarama Naidu & others ... Plaintiffs
Vs.
P.Venkatamuni Reddy & Others ... Defendants

To
R12: G.Venkata Subba Reddy s/o. G.Papi Reddy, D.No.23-2-135, Sri Lakshmi Colony, M.R.Palle, Tirupati, Tirupati District.

NOTICE TO DEFENDANT NO.5

Please take notice that the above suit is posted to 16.06.2025 for your appearance either in person or through your advocate. Failing which the above suit will be decided exparte.

(BY THE ORDER OF THE COURT)

MATTA PURUSHOTHAM REDDY
Advocate for plaintiff

IN THE COURT OF THE 10th ADDITIONAL DISTRICT JUDGE OF TIRUPATI
O.S.No.286 of 2018

Periyavaram Niranjan Reddy... Plaintiff
Vs.
Valliveti Vijayasimha Reddy & Others. ... Defendants

To
D2: V.Bhargavi W/o. Late V.Vijayasimha Reddy,
D3: V.Arun Sri S/o. Late V.Vijayasimha Reddy
D4 : V.Nithya Reddy D/o. Late V.Vijayasimha Reddy

NOTICE TO DEFENDANT NOs. 2 to 4

Please take notice that the above suit is posted to 18.06.2025 for your appearance defendant No.2 to 4 either in person or through your advocate. Failing which the above suit will be decided exparte.

(BY THE ORDER OF THE COURT)

MATTA PURUSHOTHAM REDDY
Advocate for plaintiff

శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా జ్యేష్ఠాభిషేకం

ప్రజాశక్తి- తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో జ్యేష్ఠాభిషేకం సోమవారం శాస్త్రోక్తంగా ప్రారంభమైంది. జ్యేష్ఠమాసంలో జ్యేష్ఠ నక్షత్రానికి ముగిసేట్లుగా ప్రతి సంవత్సరం మూడురోజుల పాటు తిరుమల శ్రీవారికి జ్యేష్ఠాభిషేకం నిర్వహిస్తారు. తరతరాలుగా అభిషేకాలతో అత్యంత ప్రాచీనమైన స్వామివారి ఉత్సవమూర్తులు అరిగిపోకుండా పరిరక్షించేందుకు 1990వ సంవత్సరంలో ఈ ఉత్సవాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలోని సంపంగి ప్రదక్షిణంలో ఉన్న కల్యాణ మండపంలో ఉదయం, సాయంత్రం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా రుత్వికులు శాంతిహోమం నిర్వహించారు. శతకలశ ప్రతిష్ఠ ఆవాహన, నవకలశ ప్రతిష్ఠ ఆవాహన, కంకణ ప్రతిష్ఠ అనంతరం స్వామి, అమ్మవార్లకు అర్ఘ్యం, పాద్యం, ఆచమనీయం చేసి కంకణధారణ చేశారు. ఆ తరువాత శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారికి వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో వేదపండితులు శ్రీసూక్తం, భూ సూక్తం, పురుష సూక్తం, నీలా సూక్తం, నారాయణ సూక్తాలను పఠిస్తుండగా పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ల, పసుపు, చందనంతో ఉత్సవమూర్తులకు విశేషంగా అభిషేకం చేపట్టారు.

సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు వజ్రకవచాన్ని అలంకరించారు. సహస్రదీపాలంకార సేవ అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారి ఉత్సవమూర్తులు వజ్రకవచంలో ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. ఇదిలా ఉండగా మంగళవారం ముత్యపు కవచంతో, బుధవారం స్వర్ణ కవచంతో స్వామి, అమ్మవార్లు భక్తులకు దర్శనమిస్తారు. ఈ కార్యక్రమంలో అదనపు ఈవో సి. హెచ్.వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వజ్ర కవచంలో స్వామివారు దర్శనం

స్పష్టమైన విధానాలతో విజన్ 2047 యాక్షన్ ప్లాన్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : స్వర్ణాంధ్ర 2047 లో భాగంగా గూడూరు పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో జిల్లా ఉన్నతాధికారులు సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా డిప్యూటీ కలెక్టర్ సుధారాణి మాట్లాడుతూ గూడూరు నియోజక వర్గం అభివృద్ధి , మండలాలు, మున్సిపాలిటీ అభివృద్ధికి యాక్షన్ ప్లాన్‌ను తయారు చేసి జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక పంపాలన్నారు. ప్రతి అధికారి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఎంపీడీవో మధుసూదన్ రావు, గూడూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి- బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి సురక్షిత మాతృ త్వ అభియాన్ కార్యక్ర మం లో భాగంగా స్థానిక పిహెచ్‌సిలో 60 మంది గర్భిణులకు వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య అధికారి డిఎన్ వెంకటేశ్వర్లు ఆహారపు అలవాట్లు, ప్రభుత్వ పథకా లపై అవగాహన కల్పించారు. గర్భిణులకు మందులు, మాత్రలు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు ఎంఎల్‌హెచ్‌సిలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

యోగాంధ్రపై అవగాహన

ప్రజాశక్తి -ఏర్పేడు : యోగా మావోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పేడు మండలంలోని మర్రిమంద నుండి పాపానాయుడుపేట వరకు ఎంపీడీవో సౌభాగ్యమ్మ ఆధ్వర్యంలో యోగాపై అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగా వల్ల మానవ ఆరోగ్యం పట్ల శారీరక, మానసిక ఆందోళన తగ్గుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పిఓపిఆర్‌డి రమణ కుమార్, పంచాయతీ కార్యదర్శులు మురగయ్య, హరికృష్ణ, భార్గవ సత్యం, టిడిపి నాయకులు, సచివాలయం సిబ్బంది, ఏఎన్ఎంలు, పారిశుధ్య కార్మికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గూడూరు టౌన్ : ఆరోగ్యానికి యోగా ఎంతో ముఖ్యమని యోగా చేయడం వల్ల మానసిక శారీరక ఉల్లాసం పెరుగుతుందని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే సునీల్ కుమార్ పేర్కొన్నారు. గూడూరు మున్సిపాల్టీ పరిధిలో యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియం నుండి టవర్ క్లాక్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ హాజరయ్యారు. ర్యాలీలో వాకర్సు పట్టణ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కట్ట మురళీకృష్ణ , పులిమి శ్రీనివాసులు, రహీం పాల్గొన్నారు.

న్యాయం చేయండి..

ఎంపీకి ఉచిత సేవకుల వినతి

ఎంపీకి వినతిపత్రం అందిస్తున్న శ్రీకాళహస్తి ఆలయ ఉచిత సేవకులు

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి: న్యాయం కోసం పోరాడుతున్న తమకు అండగా నిలబడాలని శ్రీకాళహస్తీశ్వరాలయ ఉచిత సేవకులు సోమవారం తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తికి విన్నవించారు. 2014 నుంచి ఉచిత సేవకులుగా పనిచేస్తున్న 12 మందికి వేతనాలు ఇవ్వకుండా ఆలయాధికారులు అన్యాయం చేస్తున్నారంటూ వారు వాపోయారు. గత ట్రస్ట్ బోర్డు ఉచిత సేవకులకు వేతనాలు ఇవ్వాలని దేవదాయ శాఖకు విన్నవించడంతో, అందుకు ఆమోదం తెలుపుతూ కమిషనర్ జీవో జారీ చేశారని గుర్తు చేశారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తమను పక్కనపెట్టి, కొత్తవారిని విధుల్లోకి తీసుకున్నారంటూ వాపోయారు. స్పందించిన ఎంపీ తప్పకుండా న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

'ఏపిపిజి సెట్-2025' పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి - క్యాంపస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నిర్వహించే ఏపిపిజిసెట్-2025 పరీక్షలు సోమవారం ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యాయి. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఇన్‌ఛార్జి ఉపకులపతి ఆచార్య అప్పారావు లాంఛనంగా కీ విడుదల చేసి ప్రారంభించారు. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు కోడ్ అప్లోడ్ చేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ ఆచార్య పిసి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ రోజు మూడు సెషన్స్ లో మొత్తం 17 సబ్జెక్టులకు ఎంట్రన్స్ పరీక్షలు జరిగాయన్నారు. ఇంగ్లీష్, సంస్కృతం, తమిళం, లలిత కళలు, స్పెరికల్చర్ ,పాలిమర్ సైన్స్, జనరల్, హిందీ,ఉర్దూ, ప్రదర్శన కళలు, హిస్టరీ, ఎడ్యుకేషన్, ఎలక్ట్రానిక్స్, జియాలజి, తెలుగు, ఫుడ్ అండ్‌న్యూట్రీషన్, స్టాటిస్టిక్స్ పరీక్షలు పూర్తయ్యాయని తెలిపారు. 14 కేంద్రాల్లో (హైదరాబాద్ సహా) పరీక్షలు జరిగాయని, 81శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. ఈ పరీక్షలు ఏపి ఆన్లైన్, టి.సి.యస్ బృందం పర్యవేక్షణలో సాగుతుందని కో కన్వీనర్ ఆచార్య సురేంద్ర బాబు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో రాకేష్ కిరణ్ మృతి

నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : నారాయణవనం మండలం పాలమంగళం దక్షిణపు కండ్రిగ సర్పంచ్ రాజారెడ్డి, వి కుప్పుస్వామి రెడ్డి ఏకైక కుమారుడు వి బాలాజీ రెడ్డి(38) సోమవారం మధ్యాహ్నం జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. సమాచారం తెలుసుకున్న రాష్ట్ర వైసిపి వాణిజ్య విభాగ కార్యదర్శి అన్నా దొరై, చిత్తూరు ఉమ్మడి జిల్లాలు క్రియాశీల కార్యదర్శి టి రాకేష్ కిరణ్ ఇంటికి వెళ్లి అతని మృతదేహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం సర్పంచ్ రాజారెడ్డి, వి కుప్పస్వామి రెడ్డిని అతని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. బాలాజీ రెడ్డి మృతికి నారాయణవనం ఎంపీపీ దివాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు అశోక్, గోవిందప్ప నాయుడు కండ్రిగ సర్పంచ్ మురళి, పాలమంగళం సౌత్ ఎంపీటీసీ నాగరాజ్, మండల ప్రధాన కార్యదర్శి మంజునాథ్, బాబు దానా రాజు , గోపాల్ వర్మ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలు విడుదల చేయాలి

ప్రజాశక్తి - క్యాంపస్ : పెండింగ్ డీఏలు విడుదల చేయాలని ఏబిఆర్ఎస్ఎం నాయకులు కోరారు. ఏపీ ప్రభుత్వ విద్యా సంస్థలలో పనిచేస్తున్న అధ్యాపకులకు, ఇతర ఉద్యోగులకు జనవరి 2024 నుండి జూలై 2025 వరకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మూడు కరువు భత్యాలు (మూల వేతనంలో దాదాపు 12 శాతం) రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ విడుదల చేయకపోవడం పట్ల విచారణ వ్యక్తం చేస్తూ జూన్ 19 వ తేదీన నిర్వహించే రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఈ కరువు భత్యాలను విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి, విద్యాశాఖ మంత్రి , ఇతర అధికారులకు ఏబిఆర్ఎస్ఎం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వై వి రామిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ డి ఎస్ వి ఎస్ బాలసుబ్రహ్మణ్యం వినతి పత్రాలు ఇచ్చారు. జనవరి 2023 నుండి జూలై 2023 వరకు కరువు భత్యాలను ప్రకటించినా వాటి బకాయిలను ఇప్పటివరకు విడుదల చేయకపోవడం పట్ల వారు విచారణ వ్యక్తం చేశారు. బకాయిలుగా ఉన్న కరువు భత్యాలను విడుదల చేయాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించి ఉద్యోగులకు డిఎ లను వెంటనే విడుదల చేసి న్యాయం చేయాలని కోరారు.

12న విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయండి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ నెల 12వ తేదీన పట్టణంలోని సంఘం థియేటర్‌లోని వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి టవర్ క్లాక్ సెంటర్ వరకు నిర్వహించనున్న విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయాలని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాయకులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

16 నుంచి టిటిడి పాఠశాలల్లో సద్గమయ: టిటిడి ఈవో

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: టిటిడి పాఠశాలల్లో ఈ నెల 16 నుండి 19 తేదీ వరకు సద్గమయ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టిటిడి ఈవో జె. శ్యామల రావు తెలిపారు. టిటిడి ఈవో ఛాంబర్ లో టిటిడి జేఈవో వీరబ్రహ్మంతో కలసి సోమవారం హెచ్‌డిపిపి అధికారులతో ఈవో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ, టిటిడికి చెందిన 7 పాఠశాలలలో టిటిడి విద్యార్థులకు దైవభక్తి, నైతిక విలువలు, నిజాయితీ, క్రమశిక్షణ, సమాజం పట్ల బాధ్యత తదితర అంశాలపై శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకుని బాలబాలికలకు చిన్న వయసు నుండే సనాతన ధర్మం, ఉమ్మడి కుటుంబం, తల్లి, తండ్రి, గురువు, దైవం సమాజం, దేశం గొప్పతనాన్ని తెలిపే అంశాలకు ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు. టిటిడికి చెందిన 7,8,9 తరగతుల పిల్లలకు తిరుపతిలోని ఎస్.జీ.ఎస్. హైస్కూల్, ఎస్వీ ఓరియంటల్ హైస్కూల్, ఎస్వీ హైస్కూల్, ఎస్.కె.ఆర్.ఎస్ ఇంగ్లీషు మీడియం స్కూల్ , ఎస్వీ బాలికల పాఠశాల, తిరుమలలోని ఎస్వీ హైస్కూల్, తాటితోపులోని ఎస్.కె.ఎస్. హైస్కూల్ పిల్లలకు ఆయా పాఠశాలలలో సదరు తేదీలలో శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. పిల్లలకు అవసరమైన 'సద్గమయ' మాడ్యూల్, లిటరేచర్ పుస్తకాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.డి.పి.పి. కార్యదర్శి రఘునాథ్, అన్నమాచార్య ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి డాక్టర్ మేడసాని మోహన్, స్విమ్స్ డైరెక్టర్ ఆర్వీ కుమార్, సీఈ టీవీ సత్యనారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

15న ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి- సత్యవేడు: శ్రీ అంకాల పరమేశ్వరి కొలుపు పురస్కరించుకొని ఈనెల 15వ తేదీ మండలంలోని జానికాపురం గ్రామం శ్రీ అంకాల పరమేశ్వరి దేవాలయ ఆవరణలో డాక్టర్ ముత్యాల చిన్ని కృష్ణుడు మెమోరియల్ ట్రస్ట్ నేతృత్వంలో తిరుపతి డాక్టరు అగర్వాల్ ఆసుపత్రి, చెన్నై దంత వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత కంటి, దంత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు ప్రతాప్ నాయుడు సోమవారం తెలిపారు. ఈ శిబిరంలో డాక్టర్ అగర్వాల్ ఆస్పత్రి డాక్టరు సుమంత్ రెడ్డి, చెన్నై దంత వైద్యురాలు డాక్టర్ భానుప్రియ పాల్గొంటారని తెలిపారు. చుట్టుపక్కల గ్రామ ప్రజలు, స్థానికులు ఉచిత శిబిరంలో పాల్గొని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 17న చెన్నై రిథమ్ సినీ ఆర్కెస్ట్రా ఆధ్వర్యంలో మ్యూజికల్ నైట్ హంగామా నిర్వహించనున్నారు.

ఎస్‌పిఎం జూనియర్ కళాశాల అడ్మిషన్లు ప్రారంభం

ప్రజాశక్తి - క్యాంపస్ : స్థానిక శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో రోస్టర్, మెరిట్ ప్రాతిపదికన ఎన్నికైన విద్యార్థినులకు మొదటి విడత కౌన్సెలింగ్ సోమవారం ప్రారంభమైంది. మొదటి రోజు డిఈఓ వెంకట సునీల్ కళాశాలకు విచ్చేసి అడ్మిషన్ ప్రక్రియను ప్రారంభించి, ప్రక్రియను అంతా పరిశీలించి అధ్యాపకులకు విద్యార్థినులకు సూచినలిచ్చారు. అనంతరం అడ్మిషన్స్ కి వచ్చిన విద్యార్థినులతో తల్లిదండ్రులతో మాట్లాడుతూ టిటిడి కళాశాలలో ఎంతో పోటీ ఉంటుందని సీటు రావడం మెరిట్ స్టూడెంట్స్ కే వరిస్తుందని కనుక వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే ఆన్లైన్లో ఉంచిన అధ్యాపకుల నంబర్ల కి సంప్రదించాలని అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా ఏర్పాటు చేసిన వసతులపై తల్లిదండ్రులతో అడిగి తెలుసుకుని సంతృప్తి చెందారు అనంతరం ఉదయ్ , ఇంచార్జ్ ప్రిన్సిపల్ డా సరస్వతి,డా స్నేహలత,డా జయమ్మ, విజయ,సూపరింటెండెంట్ సుశీల, కళాశాల అధ్యాపకులకు కార్యాలయ సిబ్బందికి క్రమ పద్ధతిలో అడ్మిషన్ ప్రక్రియను నిర్వహించాలని విద్యార్థినిలు ఎక్కువసేపు నిరీక్షణ లేకుండా అడ్మిట్ కార్డును త్వరితగతిన అందజేయాలని పలు సూచనలిచ్చారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

- డేగా రవి రాఘవేంద్ర

మాట్లాడుతున్న డేగా రాఘవేంద్ర

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఈనెల 3 వ తేదీన గూడూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో దళితుల పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనార్టీ యునైటెడ్ ఫోరమ్ జాతీయ అధ్యక్షులు డేగా రవి రాఘవేంద్ర డిమాండ్ చేశారు. సోమవారం గూడూరు రూరల్ పోలీసు స్టేషన్ ఎదుట చెన్నూరు గ్రామ దళితులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్యాయంగా దళితుల పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని తెలిపారు .అనంతరం పోలీసు అధికారులు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. పోలీసు వ్యవస్థ పై నమ్మకం ఉందని తెలిపారు. న్యాయం జరగని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈయన వెంట వేగూరు విజయ్ కుమార్, గోవిందు, శంకరయ్య పాల్గొన్నారు.

డ్రోన్‌లతో భూ సర్వే

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని కర్లపూడి, సిద్ధవరం, కొత్తపట్నం తదితర గ్రామాల్లో భూము లను డ్రోన్ల సాయంతో సర్వే నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సోమవారం కోట మండలం స్థానిక తహశీల్దారు కటారి జయ జయ రావు ఆదేశాల మేరకు స్థానిక రెవెన్యూ అధికారులు డ్రోన్ల సాయంతో భూముల సర్వే ప్రారం భించారు. ఈ నేపథ్యంలో కర్లపూడి గ్రామంలో వీఆర్వో శ్రీనివాసులు ఆధ్వర్యంలో డ్రోన్ మ్యాపింగ్ భూమి ప్రాంతాన్ని సర్వే చేసే ప్రక్రియను ఆపరేటర్ డ్రోన్ భూమిపైకి ఎగరవేశారు. డ్రోన్ కదులుతున్నప్పుడు వాటి చిత్రాలను తీసి కంప్యూటర్ సాఫ్ట్వేర్ సాయంతో భూముల వివరాలను సేకరించే పరిస్థితులు ఉంటాయని రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో కర్లపూడి, కొత్తపట్నం, సిద్ధవరం, నెల్లూరు పల్లి కొత్తపట్నం, తదితర ప్రాంతాల్లో డ్రోన్ల సహాయంతో సర్వేను క్షుణ్ణంగా జరుపుతున్నారు. ఈ సర్వే ద్వారా ఎలాంటి లోపాలు తలెత్తకుండా ఉంటాయని తహశీల్దారు తెలిపారు.